**BLUE PRINT FOR TELUGU – TELANGANA (189) CLASS XII (189)**

FOR THE ACEDEMIC YEAR 2022 -23

MAX MARKS - 80 TIME: 3 Hours

---

సూచనలు :-

1) పరీక్ష పత్రం లక్ష్యాత్మక (బహుళైశ్చిక) మరియు విషయాత్మక భాగాలుగా విభజింపబడి ఉంటుంది. 40 మార్కుల చొప్పున మొత్తం 80 మార్కులు.
2) మొదటిభాగం లక్ష్యాత్మక భాగం. ఇందులో అపరిచిత గద్యాంశములు, వ్యాకరణం, పరిచిత పద్య, గద్యాంశములు , సాహిత్య చరిత్ర అను అంశాలు ఉంటాయి. మొత్తం 50 ప్రశ్నలు ఉంటాయి. నలభై రాయాలి. మొత్తం 40 మార్కులు.
3) రెండవ భాగం విషయాత్మక భాగం. ఇందులో ప్రధాన వాచకం, (ఉపవాచకం) నాటకం, సృజనాత్మక రచన, అను 3 భాగాలు ఉంటాయి.
4) ప్రధాన వాచకం అను భాగం లో గద్య, పద్య, సాహిత్య చరిత్రలు అను ఉప విభాగాలు ఉంటాయి.
5) సృజనాత్మక రచన అన్న ఉపవిభాగంలో వ్యాసరచన ,అనువాదములు ఉంటాయి.
6) రెండవ భాగం లో మొత్తం 12 ప్రశ్నలు ఇవ్వబడ్డాయి – రాయవలసినవి 8. 40 మార్కులు

| మొదటిభాగం-- లక్ష్యాత్మక భాగం(బహుళైశ్చిక) (40) (PART-A) | | | | |
|---|---|---|---|---|
| క్రమ సంఖ్య | పాఠ్యాంశములు / బోధనాంశములు | ప్రశ్నల రకం | ప్రశ్నల సంఖ్య/మార్కులు | మార్కులు |
| 01 | అపరిచిత గద్యాంశములు రెండు ఉంటాయి. అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయాలి | మొత్తం పది ప్రశ్నలు ఉంటాయి. బాహుళైశ్చిక ప్రశ్నలు, తగిన సమాధానములు గుర్తించాలి. | 10<br>10X1=10 | 10మా |
| 02 | వ్యాకరణం (మొత్తం 19 ప్రశ్నలు ఉంటాయి)<br>అ ) ఛందస్సు (10) | బాహుళైశ్చిక ప్రశ్నలు, తగిన సమాధానములు గుర్తించాలి. | 10<br>8X1=8 | 8 మా |
| | ఆ) అలంకారం(9) | బాహుళైశ్చిక ప్రశ్నలు, తగిన సమాధానములు గుర్తించాలి. | 9<br>8X1=8 | 8 మా |
| 03 | పరిచిత పద్య, గద్యాంశం<br>ఇందులో పద్య భాగం నుండి రెండు పరిచిత పద్యాంశములు ఐదేసి ప్రశ్నల చొప్పున ఉంటాయి. ఒక దానిలో సమాధానములు గుర్తిం చాలి. | బాహుళైశ్చిక ప్రశ్నలు, తగిన సమాధానములు గుర్తించాలి. | 15<br>5X1=5 | 10 మా |

| | | | | |
|---|---|---|---|---|
| | గద్య భాగం నుండి అయిదు ప్రశ్నలు గల ఒక పరిచిత గద్యాంశము ఉంటుంది. | | 5X1=5 | |
| 04 | సాహిత్య చరిత్ర | బహుళైశ్చిక ప్రశ్నలు, తగిన సమాధానములు గుర్తించాలి | 6<br>4X1=4 | 4 మా |
| మొదటిభాగం లో మొత్తం 50 **ఆబ్జక్టివ్ ప్రశ్నలు** ఇవ్వబడ్డాయి. **నలభై (40)రాయాలి**.<br>నలభై మార్కులు | | | | |
| రెండవ భాగం – విషయాత్మక విభాగం (40)<br>(PART-B) | | | | |
| క్రమ సంఖ్య | పాఠ్యాంశములు/బోధనాంశములు | ప్రశ్నల రకం | ప్రశ్నల సంఖ్య / మార్కులు | మార్కులు |
| 05 | ప్రధాన వాచకం -గద్య ,పద్య భాగాల నుండి ఇవ్వబడిన మూడు లఘు ప్రశ్నలనుండి రెండింటికి సమాధానములు రాయాలి. | లఘు ప్రశ్నల రకం ముప్పై పదాలలో రాయాలి. | 3<br>2X3=6 | 6మా |
| | గద్య భాగం నుండి ఇవ్వబడిన రెండు వ్యాసరూప ప్రశ్నలనుండి ఒక ప్రశ్నకు సమాధానం రాయాలి | వ్యాసరూప ప్రశ్న రకం వందపదాలలో రాయాలి. | 2<br>1X 5=5 | 5 మా |
| 06 | పద్య భాగం నుండి ఇవ్వబడిన రెండు పద్యాల నుండి ఒక పద్యమునకు ప్రతి పదార్థం రాయాలి. | పద్యంలో ఉన్న పదాలకు అన్వయ పూర్వకంగా అర్థాలు రాయాలి. | 2<br>1X 5=5 | 5 మా |
| 07 | సాహిత్య చరిత్ర - నుండిఇవ్వబడిన రెండు వ్యాస రూప ప్రశ్నలనుండి ఒక ప్రశ్న కు సమాధానము రాయాలి | వ్యాసరూప ప్రశ్న వందపదాలలో రాయాలి. | 2<br>1X 5=5 | 5 మా |
| PART-C | | | | |
| 08 | ఉపవాచకం-నాటక స్రవంతి నుండి<br>రెండు ప్రశ్నలు – ఒకటి రాయాలి | వ్యాసరూప ప్రశ్న నూటాయిరవై పదాలలో రాయాలి | 1<br>1X6=6 | 6మా |
| PART-D | | | | |
| 09 | వ్యాసరచన - మూడు అంశాలు – ఒకటి రాయాలి | 150 పదాలలో సమాధానం రాయాలి | 1<br>1X7=7 | 7మా |
| | అనువాదం | | 1<br>1X6=6 | 6 మా |
| రెండవ భాగం లో **మొత్తం** 12 **ప్రశ్నలు** ఇవ్వబడ్డాయి – **రాయవలసినవి** 8.<br>40 మార్కులు | | | | |

**TEXT BOOK: SHUBHODAYAM AND SAHITHYA CHARITRA**

SAMPLE QUESTION PAPER TELUGU – TELANGANA (189) CLASS XII
FOR THE ACEDEMIC YEAR 2022 -23
{SHUBHODAYAM AND SAHITHYA CHARITRA}

MAX MARKS - 80 TIME:3 Hours

మొదటిభాగం-- లక్ష్యాత్మక భాగం(బహుళైశ్చిక) (40 MARKS)

(PART-A) భాగం-అ (Part-A)

## (01. **అపరిచిత గద్యాంశముల విభాగం**)

1. ఈ విభాగం లో ఇవ్వబడిన రెండు గద్యాంశమును చదివి జవాబులు రాయాలి. 10 X 1= 10

అ. ఈ క్రింది గద్యాశమును చదివి, దాని క్రింద ఇచ్చిన ప్రశ్నలకు,ఇవ్వబడిన జవాబులలో సరియైన జవాబును గుర్తించి రాయండి.

లౌకిక ప్రపంచములో ప్రతి వ్యక్తి తన ప్రయత్నము ఫలించాలని, విజయం దక్కాలని కోరుకుంటాడు. విద్యార్థి తాను వ్రాసిన పరీక్షలలో సర్వోత్తమ శ్రేణిని, వర్తకుడు తాను చేసే వ్యాపారములో పెద్ద లాభాన్ని, కర్షకుడు తాను చేసే వ్యాపారములో అత్యంత రాబడిని, ఉద్యోగి తన వృత్తి క్షేత్రములో సర్వోన్నత పదవిని పొందాలని కోరు కుంటాడు. ఒక సామాన్య మానవుడు సంసార సాగరములోని సమస్యల సుడిగుండాలను, అవమానాల ఆటుపోటులను, కష్టనష్టాలనే క్రూరమైన జలచరాలను అధిగమించి, సుఖాల తీరాలను చేరాలని ప్రయత్నిస్తుంటాడు. దీనికై వారు తమలో తాము లక్ష్యాలను నిర్ణయించుకొని, స్వీయ ప్రేరణ గావించుకొని, ధ్యేయము వైపునకు ఉన్ముఖీకరించిన వారై, శక్తియుక్తులను కూడదీసుకొని, ఒడిదుడుకులు, ఢక్కా ముక్కీలు, సవాళ్ళు ఎదుర్కుంటూ, నిరాశా నిస్పృహలకు లోను కాకుండా, ఒక్కొక్క అడుగే ముందుకు వేసుకుంటూ విజయపు అంచులను ముద్దాడాలనుకుంటారు.

వీరు "ఆరంభించరు నీచమానవులు............" అన్న సూక్తి లోని ధీరులు. బహు ప్రయత్న శీలురు. మరి కొందరు పై ప్రయత్నాలు చేస్తూనే కనిపించని దైవాన్ని, విధిని, అదృష్టాన్ని పరిపూర్ణంగా విశ్వసిస్తూ, పూజలు, పునస్కారాలు చేస్తూ, కొండలు, బండలు ఎక్కుతూ తమ శ్రమకు తోడు దైవ శక్తి లభించేలా కోరుకుంటూ విజయాలను కాంక్షిస్తారు. ఇంకా కొందరు విజయాలకై కేవలము దైవ శక్తినే విశ్వసిస్తూ (నిజానికి వీరు సంపూర్ణ శరణాగతి చేసెడు వారుకాదు) నిష్క్రియాపరులై విజయాలను అపేక్షిస్తారు. అంటే గాలిలో దీపం పెట్టి దేవుడా దేవుడా నీవే కాపాడు అనుకునే రకం. కొందరు దైవాన్ని విశ్వసించరు. ప్రయత్నించరు. విజయాల పల్లకిలో ఊరేగాలని మాత్రము కోరుకుంటారు.

అయితే సృష్టిలో కొన్ని చమత్కారాలు, విచిత్రాలు జరుగుతుంటాయి. న్యాయపరులు, ధర్మాత్ములు, దక్షులు చేసే పనులు జయప్రదం కావు. దుర్మార్గులు, కౄరులు చేసే పనులు కొన్ని విజయవంతమవుతాయి. నిష్క్రియాపరులు-ఐశ్వర్యాలు, విజయాలు పొందుతారు. శ్రామికులు, దక్షులు అపజయం పొందుతారు. అంటే ఏదీ మన ఇష్టానుసారము జరుగదు. అలాగని చేతులు ముడుచుకోలేము. విధిని నిందిస్తూ బ్రతకలేము. బ్రతుకు బండిని లాగాల్సిందే. మరి అలాంటప్పుడు మనిషి తన జీవన యానములో అత్యున్నత విజయాలు సాధించాలంటే అతడికి కావలసినది, తోడ్పడవలసినది ఏమిటి? ఇది వెయ్యి డాలర్ల ప్రశ్న. పౌరుషమా? దైవమా? లేదా రెండూనా? లేదా ఈ రెండూ కాక మరేదైనానా? ఈ రెండూ కాక మరేదైనా జరిగే అవకాశం లేదు. మనిషి జీవితములో విజయములో పాత్ర వహించేది పౌరుషమా ? దైవమో? పెద్దలు రెండూనూ అయి ఉంటుందని అన్నారు.

ప్రశ్నలు:

1) మనిషి జీవితములో విజయము సాధించాలంటే యేది కావాలి?
   అ.పౌరుషము ఆ. దైవము
   ఇ.రెండూనూ ఈ. పైవి యేవీ కావు

2) కర్షకుడు తాను చేసే వ్యాపారములో యేమి కోరుకుంటాడు
   అ. అత్యంత దిగుబడి ఆ. పెద్ద లాభము
   ఇ. అత్యుత్తమ శ్రేణి ఈ. పదోన్నతి

3) "గాలిలో దీపం పెట్టి దేవుడా!దేవుడా! నీవే కాపాడు!" అని ఎవరు కోరుకుంటారు?
   అ. సర్వస్య శరణాగతులు ఆ. పౌరుష వంతులు
   ఇ. నిష్క్రియా పరులు ఈ. పైవేవీ కాదు

4) "ఆరంభించరు నీచమానవులు............." అన్న పద్య సూక్తి లోని వ్యక్తులుఎట్టి వారు?
   అ. నిష్క్రియా పరులు ఆ. మధ్యములు
   ఇ. బహ ప్రయత్న శీలురు ఈ. పై వన్నియూ సరియైనవి

5) పై గద్యాంశములో కష్ట నష్టాలను వేటితో పోల్చారు
   అ. సుడి గుండాలు ఆ.ఆటు పోటులు
   ఇ. కౄర జలచరాలు ఈ. యేవియూ కాదు

ఆ. ఆధునిక వచన రచనలలో జనాదరణ పొందిన సాహితి ప్రక్రియ కథానిక. సంక్షిప్తత, ఏకాంశ వ్యగ్రత , స్వయం సంపూర్ణత, నిర్భరత దీని ప్రత్యేక లక్షణములు. సంక్షిప్తత అనగా కథా వాస్తు సంగ్రహత కలిగినదని అర్ధం. అనగా సంఘటనలు, పాత్రలు, సంవాదములు మొదలైన వానిలో సంక్షిప్తత కనిపించవలెను. కథా సంవిధానంలో మొదటి నుండి చివరి వరకు ఒకే ఒక ప్రధానాంశమును ఆశ్రయించుకొని రచన సాగవలెను. ఇదియే ఏకాంశ వ్యగ్రత . రచయిత లక్ష్యము నెరవేరునట్లు కథానిక సంపూర్ణమై ఉండవలెను రచనలో చదువరి నిమగ్నమగునట్లు చేయు లక్షణము నిర్భరత. కథనము, వర్ణనము, వాతావరణము , శైలి పాత్రలు, సంవాదములు ఈ లక్షణములను పోషించును. ఆఖ్యాయిక, కథ, ఖండకథ, పరి కథ, కథానిక అని గద్య కావ్యములు ఐదు విధములని అగ్నిపురాణంలోనూ, ధ్వన్యాలోకములోనూ చెప్పబడినది. వీనిలో కథానిక చిన్నది. దీనికే చిన్న కథ అని నామాంతరము. కానీ సాధారణముగా కథ, కథానిక, చిన్న కథ అను మూడింటిని సమానార్ధ కాలుగా వాడుతున్నారు.

ప్రశ్నలు :-

6) చిన్న కథ అనే నామాంతరం కలది ఏది ?
   అ. పురాణం ఆ.కథానిక
   ఇ. కల్పిక ఈ. నాటిక

7) సంక్షిప్తత అనగానేమి?
   అ. విస్తృతి ఆ. సంగ్రహత
   ఇ. నిడివి ఈ. రమ్యత

8) రచయిత లక్ష్యం నెరవేరునట్లు కథానిక ఎలా ఉండాలి?
అ. సంపూర్ణంగా ఆ. అసంపూర్ణంగా
ఇ. అస్పష్టంగా ఈ. అంతర్లీనంగా

9) అగ్నిపురాణంలో, ధ్వన్యాలోకంలో గద్య కావ్యములు ఎన్ని విధాలు అని చెప్ప బడినది?
అ. పది ఆ.ఎనిమిది
ఇ. ఆరు ఈ. ఐదు

10) కథానిక ప్రత్యేక లక్షణం
అ. ఏకాంశ వ్యగ్రత ఆ. పురవర్ణన
ఇ. కథానాయకుని వర్ణన ఈ. చాతుర్వరణ వర్ణన

(02.**వ్యాకరణ విభాగం**)

2. (అ) ఈ క్రింది ఛందస్సు సంబంధిత ప్రశ్నలు చదివి, అర్థం చేసుకుని, దాని దిగువ ఇవ్వబడిన ప్రశ్నలకు సరియైన జవాబులు గుర్తించి రాయండి. ఇందులో మొత్తం పది ప్రశ్నలు ఉంటాయి. ఎనిమిది ప్రశ్నలకు జవాబులు రాయాలి 8X1=8

<u>ప్రతి యింటన్ ఘనపారిలే, చదువు సంప్రాప్తంబు శాస్త్రార్థముల్</u>

11) పై పద్యము నందు గణములేవి?
అ. మ స జ స త త గ ఆ. న జ భ జ జ ర
ఇ. స భ ర న మ య వ ఈ. భ ర న భ భ ర వ

12) పై పద్యము యే ఛందస్సుకు చెందినది?
అ. మత్తేభం ఆ. శార్దూలం
ఇ. చంపక మాల ఈ. ఉత్పల మాల

13) పై పద్య పాదమునందు యతి ఎన్నవ అక్షరం .
అ. 14 ఆ. 12 ఇ. 11 ఈ. 10

14) భద్రంబున్నొనగూర్చి లంకపురి గాపాడన్ యముండైన యా------- అను పద్య పాదంలో ప్రాస అక్షరమును గుర్తించండి.
అ. భ ఆ. ద్ర ఇ. బు ఈ. యా

15) ఇన గణత్రయంబు ఇంద్రద్వయంబు హంస పంచకంబు ----ఇది యే పద్య లక్షణము.
అ. ఆటవెలది ఆ. శార్దూలం
ఇ. చంపక మాల ఈ. ఉత్పల మాల

16) తేటగీతిలో గణాలు తెలుపండి ?
అ. ప్రతి పాదంలో గా భజ సనల అను గణములు ఉంటాయి
ఆ . ప్రతి పాదానికి ఒక సూర్య గణం రెండు ఇంద్ర గణాలు. రెండు సూర్య గణాలు
ఇ . ప్రతి పాదంలో న జ భ జ జజ ర అను గణములు ఉంటాయి
ఈ . అన్ని సమాధానములు సరి అయినవి

17) కంద పద్యములో మొదటి రెండు పాదా లలో ఎన్ని గణాలు ఉంటాయి ?
అ. ఆరు ఆ. ఐదు ఇ. మూడు ఈ. ఎనిమిది

18) తేటగీతిలో <u>ప్రాస</u> ఎన్నవ అక్షరం?
అ. 10 ఆ . 12. ఇ. ప్రాస ఉండదు ఈ. అన్ని సరి అయినవి

19) శార్దూల పద్యంలో <u>యతి స్థానం</u>
అ. 13 ఆ. 12 . ఇ. యతి ఉండదు ఈ . 13

20) చంపకమాల గణములు తెలుపండి.
అ. మ స జ స త త గ ఆ. న జ భ జ జ ర
ఇ. స భ ర న మ య వ ఈ. భ ర న భ భ ర వ

2. (ఆ) ఈ క్రిందిఅలంకార సంబంధిత ప్రశ్నలు చదివి, అర్థం చేసుకుని, దాని దిగువ ఇవ్వబడిన ప్రశ్నలకు సరియైన జవాబులు గుర్తించి రాయండి. ఇందులో <u>మొత్తం తొమ్మిది ప్రశ్నలు</u> ఉంటాయి. <u>ఎనిమిది ప్రశ్నలకు జవాబులు</u> రాయాలి 8X1=8

21) "హనుమంతుడు సముద్రమును లాంఘించెను. మాహాత్ములకు సాధ్యం కానిది లేదు కదా" - ఈ వాక్యం నందు విశేషం తెలుపండి.
అ. హనుమంతుడు సముద్రమును లాంఘించెను
ఆ. మాహాత్ములకు సాధ్యం కానిది లేదు కదా
ఇ. రెండు వాక్యమలలో విశేషం ఉంది
ఈ. రెండు వాక్యములలో విశేషము లేదు

22) "ఆమె ముఖం చంద్ర బింబం వలె ఉన్నది"- అన్న వాక్యం నందు గల అలంకారం యేది ?
అ. ఉపమ ఆ. శ్లేష ఇ. అతిశయోక్తి ఈ. అర్థాంతరన్యాస

23) "ఆ నగరమందలి మేడలు ఆకాశం అంటుచున్నవి" -ఈ వాక్యంలో గల అలంకారం యేది?
అ. ఉపమ ఆ. శ్లేష ఇ. అతిశయోక్తి ఈ. అర్థాంతరన్యాస

24) "హనుమంతుడు సముద్రమును లాంఘించెను. మాహాత్ములకు సాధ్యం కానిది లేదు కదా" – అన్న వాక్యంలో యే వాక్యం యే వాక్యంతో సమర్ధించడమైనది ?
అ. విశేషమును సామాన్య వాక్యము తో
ఆ. సామాన్యమును విశేష వాక్యము తో
ఇ. సంయుక్తవాక్యం సామాన్య వాక్యముతో
ఈ . సామాన్య వాక్యము సంయుక్త వాక్యముతో

25) ఉపమానం అనగానేమి?
అ. వర్ణించదలచిన విషయము
ఆ. పోల్చడానికి ఎంచుకున్న విషయము
ఇ. ఉపమేయములోను, ఉపమానములోను సమానముగా ఉన్న లక్షణము లేక ధర్మము
ఈ. ఉపమానకు ఉపమేయమునకు ఉన్న పోలికను తెలుపుతూ అన్వయము కుదిర్చే పదము

26) సమాన ధర్మం అనగానేమి?

అ. వర్ణించదలచిన విషయము

ఆ. పోల్చడానికి ఎంచుకున్న విషయము

ఇ. ఉపమేయములోను, ఉపమానములోను సమానముగా ఉన్న లక్షణము లేక ధర్మము

ఈ. ఉపమానమునకు ఉపమేయమునకు ఉన్న పోలికను తెలుపుతూ అన్వయము కుదిర్చే పదము

27) “రాజు కువలయానందకరుడు” -ఇందలి అలంకారమును గుర్తించండి ?

అ. ఉపమ ఆ. శ్లేష ఇ. అతిశయోక్తి ఈ. అర్థాంతరన్యాస

28) శ్లేషాలంకార లక్షణం తెలపండి.

అ. అనేక అర్థాలకు ఆశ్రయ మైంది శ్లేషాలంకారం.

ఆ. ధర్మ సమయాన్ని బట్టి ఉపమేయాన్ని ఉపమానంగా ఊహించడం శ్లేష

ఇ. ఉపమానోపమేయాలకు సాదృష్యం చెప్పడం శ్లేష

ఈ. అన్నీ సరి అయినవి

29) గోరంతలు కొండంతలుగా చేసి చెప్పు అలంకారం ఏది?

అ. ఉపమ ఆ. శ్లేష ఇ. అతిశయోక్తి ఈ. అర్థాంతరన్యాస

## 03. **పరిచిత పద్య, గద్యాంశ విభాగములు**

3. (అ) ఇందులో ముందుగా పద్య భాగంనుండి రెండు పరిచిత పద్యాంశములు ఉంటాయి. అందులో నుండి ఒక పద్యాంశమును ఎంపిక చేసుకొని సమాధనములను గుర్తించాలి.

5X1=5

1. డక్కెను రాజ్యమటంచునకటా! యిటు దమ్ముని భాగమీక నీ
వెక్కటి మ్రింగ జూచె;దది యెట్లఋగున్?విను మీను లోలతన్
గ్రక్కున నామిషంబు చవి గాలము మ్రింగిన చాడ్పు సూవెయి;
ట్లుక్కివుడైన నీకొడుకు నుల్లము నున్నటు లాడ గూడునే”?

ప్రశ్నలు:

30) ఉక్కివుడు-అను పదము ఎవరిని సూచించును?

ఆ. విదురుడు ఆ. ధృతరాష్ట్రుడు

ఇ. దుర్యోధనుడు ఈ. ఎవరూ కాదు

31) లోలత-అను పదమునకు అర్థము తెలుపండి?

అ.పేరాశ ఆ. తిరగడము ఇ.కోరిక ఈ.ఆకలి

32) ఈ పద్యములో ఎవరు ఎవరితో మాట్లాడుతున్నారు?

అ. విదురుడు దుర్యోధనునితో ఆ. విదురుడు ధృతరాష్ట్రునితో

ఇ. ధృతరాష్ట్రుడు దుర్యోధనునితో ఈ. కవి పాఠకునితో

33) రాజ్యము దక్కిందని ఎవరు మింగాలని చూస్తున్నారు?

అ. విదురుడు ఆ. ధృతరాష్ట్రుడు

ఇ. దుర్యోధనుడు ఈ. ఎవరూ కాదు

34) ఈ పద్యం యొక్క పాఠ్యాంశం రచించిన కవి ఎవరు?

అ. నన్నయ ఆ. తిక్కన

ఇ. ఎర్రన ఈ. సోమన

**(లేదా)**

**2**. కరి తురగాది ఘట్టనయుగాలియు నొంపదె యొంటినున్న య
త్తరువు?ననేక భూరుహ వితానము గుంపయి పేర్చి బాధలం
బొరయునె?యన్న దమ్ములంబొందిన నేరి కసాధ్యులట్లుగా
కెరవయినిల్చినంగెలని కెల్లిదమై పఱివోదు రెంతయున్!"

35) కరి-అను పదముదేనిని సూచించును?

అ. ఏనుగు ఆ.మబ్బు

ఇ. విరి ఈ.యేవియూ కాదు

36) భూరుహము -అను పదమునకు అర్ధము తెలుపండి

అ. చెట్టు ఆ. బూరుగు ఇ. గుంపు ఈ.అన్నియూ

37) ఈ పద్యములో ఎవరు ఎవరితో మాట్లాడుతున్నారు?

అ.విదురుడు ధృత రాష్ట్రునితో ఆ. విదురుడు దుర్యోధనునితో

ఇ. ధృతరాష్ట్రుడు దుర్యోధనునితో ఈ. కవి పాఠకునితో

38) ఈ పద్యానికి శీర్షిక సూచించండి?

అ.కలిసి ఉంటే కలదు సుఖము

ఆ.కలహించుకుంటే శత్రువులకు చులకన అవుతాము

ఇ.ఒక్కరుగా ఉంటే బలహీనులు పడిపోతారు

ఈ.పైవన్నియూ సరియైనవి కాదు

39) ఈ పద్యం యే పాఠ్య భాగం నుండి గ్రహించబడినది?

అ. విదుర నీతి ఆ. బెజ్జ మహా దేవి

ఇ. అన్నదాత ఈ. రవ్వల పతాక

3. (అ) ఈ క్రింది పరిచిత గద్యము చదివి, అర్ధం చేసుకుని, దాని దిగువ ఇవ్వబడిన ప్రశ్నలకు సరియైన జవాబులు గుర్తించి రాయండి. 5 X 1=5

భాష, చరిత్ర, సంస్కృతి మానవ జీవిత స్వరూప స్వభావాలనూ, మానవ వికాస దశలనూ, మానవుడు సృజించి పెంపొందించిన ప్రపంచాన్ని విశ్లేషించి వివరించే జ్ఞానానికి మూడు రూపాలు. భాష మానవుడు కల్పించుకున్నది. చరిత్ర అనుభవాల చయనిక. పాశవిక దశ నుండి తాను ఎదిగిన తీరు తెన్నులే సంస్కృతి.

శ్వాస కోసముముక్కు, ఆహారము కోసము నోరు సహజంగా మానవునికి వచ్చినవి. వాటిని మానవుడు భాషా సృజన కోసము వినియోగించుకున్నాడు. మానవుని జీవితముతో పాటు భాష మారుతూ వచ్చింది

భాష సహజంగా కృత్రిమమే. మానవ కల్పితమే. చెట్ల నీడల్లో, గుహ గర్భాలలో ఎదిగి ఉన్నంత కాలము ప్రకృతి. ఇల్లు కట్టుకోవడము సంస్కృతి. ఈది నదిని దాటడము ప్రకృతి. దుంగనో, పడవనో ఆధారంగా దాటడము సంస్కృతి. చెట్లకున్న ఫలాలను, దొరికిన పశుపక్ష్యాదులను పట్టు కొని తినడము ప్రకృతి. పండించుకొనియో, కాల్చుకొని యో

తినడము సంస్కృతి. ప్రకృతి సంపదను తన ఇచ్ఛానుసారము ఉపయోగించుకునే శక్తి సమస్త జీవకోటిలో ఒక్క మానవునికే ఉన్నది. ఇతర జీవుల్లో ఈ శక్తి ఉన్నా అది సహజము, పరిమితము, పరిణామ రహితము. పశుపక్ష్యాదుల చేష్టల్లో, అరుపుల్లో ఆనాటి నుంచి యే మార్పు లేదు. ఏ పరిణామము లేదు.అయితే ఈ పాశవికపు పొలిమేరలనుంచి ఏనాడో విడివడి మానవుడు క్రమక్రమంగా వికాసాన్ని పొందుతునే ఉన్నాడు.ప్రకృతి రహస్యాలను చేదిస్తూనే ఉన్నాడు. అంతరిక్షములోకి పోగలుగుతున్నాడు. సాగరతలాన్ని అందుకుంటున్నాడు. శబ్దాన్ని కొన్ని లక్షల మైళ్ళ వరకు పంపి, తిరిగి సమాధానాన్ని పొందుతున్నాడు. వెలుగు కిరణాలను ప్రసారము చేస్తున్నాడు. కంటికగుపడని సూక్ష్మజీవుల స్థితిగతులను పరిశీలిస్తున్నాడు. సృష్టికి ప్రతిసృష్టి చేస్తున్నాడు. భౌతికంగా చాలా ఎదిగి పోతున్నాడు. కొందరు ఇలా భౌతికముగా ఎదగడానినే నాగరికత అంటున్నారు. మానసికంగా ఎదిగి పోవడాన్ని అనగాపాశవిక లక్షణాలను దులిపి వేయడాన్ని సంస్కృతి అంటున్నారు.

ప్రశ్నలు:

40) మానవ జీవిత స్వరూప స్వభావాలనూ, మానవ వికాస దశలనూ, మానవుడు సృజించి పెంపొందించిన ప్రపంచాన్ని విశ్లేషించి వివరించే జ్ఞానానికి రూపాలు యేవి?
అ. భాష, చరిత్ర, సంస్కృతి — ఆ. చరిత్ర, సంస్కృతి
ఇ. భాష, సంస్కృతి — ఈ. యేవియూ కాదు

41) భాష
అ. మానవుడికి సహజముగా వచ్చినది — ఆ. మానవుడు కల్పించుకున్నది.
ఇ. మానవునికి దేవుని ప్రసాదము — ఈ. పైవేవియూ కాదు.

42) సంస్కృతి అని దేనిని అంటాము?
అ. మానసికంగా ఎదిగి పోవడాన్ని అనగాపాశవిక లక్షణాలను దులిపి వేయడాన్ని సంస్కృతి అంటాము.
ఆ. భౌతికముగా ఎదగడానినే సంస్కృతి అంటాము.
ఇ. మానసికంగా ఎదిగి పోవడాన్ని, భౌతికముగా ఎదగడానిని సంస్కృతి అంటాము.
ఈ. పైవన్ని యూ సరియైనవి.

43) నాగరికత అని దేనిని అంటాము?
అ. మానసికంగా ఎదిగి పోవడాన్ని అనగాపాశవిక లక్షణాలను దులిపి వేయడాన్నినాగరికత అంటాము.
ఆ. భౌతికముగా ఎదగడానినే నాగరికత అంటాము.
ఇ. మానసికంగా ఎదిగి పోవడాన్ని, భౌతికముగా ఎదగడానిని నాగరికత అంటాము.
ఈ. పైవన్ని యూ సరియైనవి.

44) ఇల్లు కట్టుకోవడమును దేనితో సూచిస్తాము?
అ. నాగరికత — ఆ. సంస్కృతి
ఇ. ప్రకృతి — ఈ. అన్నియూ సరియైనవి

## (04. **సాహిత్య చరిత్ర విభాగం** )

04 . ఈ క్రింది ప్రశ్నలు చదివి, అర్థం చేసుకుని, దాని దిగువ ఇవ్వబడిన ఆరు ప్రశ్నలలో నాలుగింటికి సరియైన జవాబులు గుర్తించి రాయండి. 04 X 1= 04

ప్రశ్నలు:

45) ఆంధ్ర కవితా పితామహుడు – అన్న బిరుదు ఎవరిది ?
అ. నన్నయ ఆ. పెద్దన
ఇ. ఎర్రన ఈ. సోమన

46) ఖడ్గ సృష్టి రచయిత ఎవరు -
అ. ఆరుద్ర ఆ. దాశరథి
ఇ. ధూర్జటి ఈ. శ్రీ శ్రీ

47) దాశరథి గారి రచన
అ. మహా ప్రస్తానం ఆ. శ్రీ కాళహస్తీశ్వర శతకం
ఇ. మనుచరిత్ర ఈ. యేదీ కాదు

48) ఆటజని కాంచె ------అను పద్యం యే కావ్యం లోనిది?
అ. మహాప్రస్థానం ఆ. వసు చరిత్ర ఇ. మను చరిత్ర ఈ. రుద్ర వీణ

49) శ్రీకాళ హస్తీశ్వర మహాత్మ్యం రాసినది ఎవరు?
అ. డా. సినారె ఆ. డా. ఇరివేంటి
ఇ. ధూర్జటి ఈ. ఎవరూ కాదు

50) నేను సైతం ప్రపంచాగ్నికి సమిధ నొక్కటి ఆహుతినిచ్చాను- అన్నది ఎవరు
అ. డా. సినారె ఆ. డా. ఇరివేంటి
ఇ. ధూర్జటి ఈ. శ్రీశ్రీ

.........................................................................................................

రెండవ భాగం – విషయాత్మక విభాగం (40 MARKS)

(PART-B) భాగం – ఆ

## (05. **ప్రధాన వాచకం** )

5. (అ) గద్య , పద్య భాగాలనుండి ఇవ్వబడిన మూడు ప్రశ్నలనుండి రెండింటికి క్లుప్తముగా సమాధానమును రాయండి. 02X 3= 06
1) బెజ్జమహాదేవి లింగమూర్తికి ఎలా ఉగ్గు పెట్టింది?
2) మానవతా అంటే ఏమిటి?
3) జాతీయోద్యమం లో పాల్గొన్న స్త్రీలను గురించి తెలపండి?

(ఆ) ఇవ్వబడిన రెండు ప్రశ్నలనుండి ఒక దానికి వంద పదాలలో సమాధానమును రాయండి. 01X 5= 05

1) భాష-చరిత్ర –సంస్కృతికి ఉన్న సంబంధాన్ని వివరించండి?
2) సినారె కవిత్వంలో మానవతా భావాలను వివరించండి?

6. కింద ఇవ్వబడిన రెండు పద్యాలలో ఒక దానికి ప్రతిపదార్థం రాయండి. 01X 5= 05

(అ) తల్లిగల్గిన నేల తపసిగానిచ్చు
దల్లి గల్గిన నేల తల జడల్గట్టు
దల్లి యున్న విషంబు ద్రావనేలిచ్చు
దల్లియుండిన దోళ్ళు దాల్ప నేలిచ్చు
తల్లి పాముల నేల ధరియింప నిచ్చు
దల్లి బూడిద యేల తా బూయ నిచ్చు
దల్లి బుచ్చునె భువి దనయుని దిరియ
దల్లి పుచ్చునె సుతు వల్లకాటికిని

(ఆ) "అది సభయే ప్రియంబెసగ నార్యులు నిల్వరయేని?నార్యులే
మదిదలపంగ వారలు సమంచిత ధర్మము వల్కరేని?న
ట్టిదియునుధర్మువే తగ ఘటించిన నిక్కము లేద యేని? దా
బదిలపు నిక్కమే యొక నెపంబిడు చొప్పగునేని భూవరా!"

07. ఒక ప్రశ్నకు వందపదాలలో సమాధనమును రాయండి. 01X 5= 05

(అ) శ్రీ కాళ హస్తీశ్వర శతకంలోని ఆధునిక భావాలను వివరించండి.
(ఆ) శ్రీశ్రీ రచనలనుపేర్కొని, మహా ప్రస్థానం గురించి రాయండి.

## భాగం –ఇ

08. ఒక ప్రశ్నకు నూట ఇరవై పదాలలో సమాధానమును రాయండి. 01X 6= 06

(అ) తొలకరి నాటకం సారాంశం రాయండి.
(ఆ) స్వాతంత్ర్యవాహిని నాటకం పాత్రలను పరిచయం చేయండి.

## భాగం-ఈ

09. (అ) కింద ఇవ్వబడిన అంశాలలో ఒక దానికి నూటయాభై పదాలలో సమాధానమును రాయండి. 01X 7= 07

1) కోవిడ్ సంక్షోభం –భారత్ ఎదుర్కున్న తీరు
2) సామాజిక మాధ్యమాలు-దురుపయోగాలు
3) స్త్రీలపై అత్యాచారాలు –నివారణా మార్గాలు

(ఆ) అనువదించండి 01X 6= 06

**Floods are not new to India and this sub-continent, but in recent years the problem has received much greater attention perhaps largely because it has led to much greater damage than in the past. This is particularly true in the case of flash floods resulting from sudden and excessively heavy rain. In the case of India flooding is very much a function of the seasonal nature of our rainfall. The monsoons are spread over a short period during the year and often bring a concentrated**

**volume of rain, which cannot be absorbed by the earth and finds outlet only in the form of streams that join up with our major river systems. But, flooding is not confined only to the main rivers of the country, often smaller tributaries and streams can cause heavy damage as well**

------------